




# భవానీమాతను దర్శించుకున్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్, అక్టోబర్ 22 : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నారాయణఖేడ్ పట్టణంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన భవానీమాత మండపాలను ఆదివారం ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఇం దులో భాగంగా మంగల్‌పేట్ భవానీమాత ఆలయంతో పాటు మహంకాళి ఆలయం వద్ద, ఎంబీఆర్ కాలనీలో ఏర్పాటు చేసి న భవానీమాత విగ్రహాలను ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం ఎల్లప్పుడు సుభిక్షంగా ఉండటంతో పాటు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. ఎమ్మెల్యే వెంట పార్టీ పట్టణ అధ్యక్షుడు నగేశ్, నాయకులు రవీందర్‌నాయక్, అభిషేక్‌శెట్కార్, సత్యనారాయణ, పండరి ఉన్నారు.



మంగల్‌పేట్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



రాజుపాటిల్‌ను పరామర్శిస్తున్న రోషన్‌రెడ్డి

## బాధితుడిని పరామర్శించిన రోషన్‌రెడ్డి

కంగ్టి, అక్టోబర్ 22 : కంగ్టి మండల మాజీ జడ్పీటీసీ రాజు పాటిల్ సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతుండగా ఆదివారం ఎంబీఆర్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తనయుడు మహారెడ్డి రోషన్‌రెడ్డి పరామర్శించారు. దవాఖానలో వైద్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. రోషన్‌రెడ్డి వెంట నిజాంపేట సర్పంచ్ జగదీశ్వర్‌చారి, బీఆర్ఎస్ నాయకుడు వంశీచందర్‌రెడ్డి ఉన్నారు.




# సద్దుల బతుకమ్మ వేడుకలు

తెలంగాణలో మహిళలకు అతి పెద్ద పండుగ బతుకమ్మ. చిన్న పెద్దా తారతమ్యం లేకుండా అందరూ బతుకమ్మ సంబురాలు జరుపుకొన్నారు. ఆదివారం గ్రామాల్లో సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు స్థానిక కూడళ్ల వద్ద బతుకమ్మ ఆటలు ఆడారు. అంతకు ముందు గునుగు, చామంతి, బంతి, తంగేడు తదితర పువ్వులతో బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు చేశారు. సంప్రాదా య గేయాలను ఆలపిస్తూ ఆటలు ఆడారు. అనంతరం స్థానిక చెరువులు, కుంటలు బావుల్లో నిమజ్జనం చేశారు. అక్కడే సద్దులను తీసుకెళ్లి భోజనం చేశారు.

*- సంగారెడ్డి న్యూస్ నెట్‌వర్క్, అక్టోబర్ 22*



బొల్లారం : సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలు



మునిపల్లి : మక్త్యాసారంలో..



కంగ్టి : బతుకమ్మలను తీసుకెళ్తున్న మహిళలు



అందోల్ : ఎర్రారంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



జిన్నారం : మంత్రికుంట గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు
















